
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
శనివారం 12 జూలై 2025

# వైసీపీ అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశం

అనంతపురం, జూలై 11 (అనంత ప్రభ)

అనంతపురంలోని ఆపిల్ గార్డెన్స్‌లో వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశం.. ముఖ్య అతిథిగా హాజరైన వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి 'రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో'పై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన అనంత వెంకటరామిరెడ్డి, నరేష్‌రెడ్డి, ఇతర నేతలు

ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి పోస్టర్లు ఆవిష్కరణ

అనంత వెంకటరామిరెడ్డి కామెంట్స్ :

రాజకీయాల్లో చంద్రబాబు అవకాశవాది. ఇప్పటి వరకు నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయ్యారు. ప్రతిసారీ ప్రజలను మోసం చేస్తున్నారు.

2014 నుంచి 2019 వరకు ఏ ఒక్క హామీని అమలు చేయలేదు. మహిళలు, రైతులకు రుణమాఫీలు చేయలేదు.

జగన్ సీఎం అయ్యాక నవరత్నాలు పథకాలు తీసుకొచ్చి అమలు చేశారు. అమ్మ ఒడి, రైతు భరోసా పథకాలు దిగ్విజయంగా అమలు చేశారు. వసతిదీవెన, విద్యాదీవెన అందించాం.

జగన్ ఇచ్చిన పథకాల కంటే ఎక్కువ పథకాలు అందిస్తామని ఎన్నికలకు ముందు కూటమి నాయకులు చెప్పారు. ఏడాది గడిచినా ఇచ్చిన సూపర్ సిక్స్ అమలుకు నోచుకోలేదు.

సూపర్‌సిక్స్ పథకాల ద్వారా ఏడాదికి ప్రజలకు రూ.81 వేల కోట్లు అందించాలి. కానీ ఈ ప్రభుత్వం ఇవ్వలేకపోయింద.

వైసీపీ హయాంలో అమలు చేసిన అమ్మ ఒడి పథకాన్ని తల్లికి వందనం.. రైతు భరోసాను అన్నదాత సుఖీభవ అని మార్చుకున్నారు.

వైఎస్ఆర్‌సీపీకి గత ఎన్నికల్లో 11 సీట్లు వచ్చినా 40 శాతం మంది ఓట్లు వేశారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసం పని చేస్తాం.

మనం ఓడిపోయినా భయపడలేదు. రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని తీసుకొచ్చి అక్రమ కేసులు పెట్టినా.. అరెస్టులు చేసినా ఎవరూ భయపడడం లేదు.

ప్రజల పక్షాన మనం బలంగా పోరాటం చేయాలి. ప్రభుత్వాన్ని నిలదీద్దాం.

కూటమి ఇచ్చిన హామీల అమలు కోసం ప్రభుత్వ మెడలు వంచుదాం.

మనం ఐదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో సంక్షేమానికి పెద్దపీట వేశాం. అనేక సంస్కరణలు తెచ్చాం.

పార్టీలో గతంలో జరిగిన పొరపాట్లు భవిష్యత్‌లో జరగవు. మనకు ద్రోహం చేసిన వారిపై కన్నుపెడుతూనే రానున్న కాలంలో కార్యకర్తలకు న్యాయం చేస్తాం.



ప్రభుత్వానికి, ప్రజలకు.. పార్టీకి, ప్రజలకు మధ్య కార్యకర్తలే వారధి. ఇది నా మాట కాదు.. జగన్ మాట.

వైసీపీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తున్నాం. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయిలో పార్టీని పటిష్టం చేస్తున్నాం. కార్యవర్గాలు ఏర్పాటు చేశాం.

త్వరలోనే డివిజన్, గ్రామ స్థాయిలో నియామకాలు పూర్తి చేస్తాం.

అందరూ ఐకమత్యంతో 'రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో'ను ప్రజల్లోకి తీసుకెళ్దాం.

ఈ రోజు తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వం అమలు చేసిందంటే అది వైఎస్ఆర్‌సీపీ పోరాటం వల్లే

రైతులకు రూ.20 వేలు, నిరుద్యోగులకు రూ.3 వేలు భృతి, 18 ఏళ్లు నిండిన మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇవ్వడం కోసం డిమాండ్ చేద్దాం. 50 ఏళ్లు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పింఛన్లు ఇస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఏటా గ్యాస్ సిలిండర్లు మూడు ఇస్తామన్నారు. ఏడాది గడిచినా ఒకటో.. రెండో ఇచ్చారు.

ప్రజల మద్దతుతో ఈ ప్రభుత్వం మెడలు వంచే బాధ్యత మన భుజస్కందాలపై ఉంది.

వైసీపీ హయాంలో అనంతపురంలో 74 సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలన తెచ్చాం.

అనంతపురం నియోజకవర్గంలో ఐదేళ్ల వైసీపీ పాలనలో రూ.1000 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి చేశాం.

కేంద్ర సహకారం, వైఎస్ జగన్ చొరవతో అనంతపురంలో రహదారులు విస్తరించాం.

గుత్తి రోడ్డు పూర్తి చేశాం. పంగల్ రోడ్డు నుంచి బళ్లారి బైపాస్ నాలుగు లైన్ల రహదారి నిర్మించాం. కేవలం 18 నెలల్లోనే టవర్‌క్లాక్ బ్రిడ్జిని పూర్తి చేశాం.

అనంతపురంలోని ప్రతి డివిజన్‌లో రోడ్లు, డ్రెయినేజీలు ఏర్పాటు చేశాం. కానీ చేసిన అభివృద్ధిని చెప్పుకునే విషయంలో వెనుకపడ్డాం.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్తగా అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదు.

ఏడాదిలో రూ.100 కోట్లు ఖర్చు చేశామంటున్నారు. ఎక్కడ పెట్టారు? 2024 జూన్ 12వ తేదీన కూటమి ప్రభుత్వం ఏర్పడింది. ఈ ఏడాది కాలంలో ఒక్క పనికైనా అనుమతులు తీసుకొచ్చారా?

అనంతపురం నియోజకవర్గంలో ఉపాధి హామీ కింద కేవలం రూ.6 కోట్లతో పనులు చేశారంటే... నియోజకవర్గానికి ఒక్క రూపాయి తేలేదు.

రుద్రంపేట రోడ్డు తెచ్చింది మనమే.. అక్కడ బ్రిడ్జిని పూర్తి చేసిందీ మనమే. కూటమి వచ్చాక 20 శాతం పనులు చేసి వారి లెక్కలోకి వేసుకుంటున్నారు.

వైసీపీ హయాంలోనే నారాయణపురంలో బ్రిడ్జిని మంజూరు చేసి పనులు ప్రారంభించాం. ఈ ప్రభుత్వంలో మిగిలిన పని చేస్తూ అది కూడా వాళ్ల ఖాతాలో వేసుకుంటున్నారు.

అనంతపురం కార్పొరేషన్ పరిధిలో మనం మంజూరు చేసిన పనులు కూడా ఇప్పుడు కొనసాగడం లేదు.

రూ.2.50 కోట్ల విలువైన రోడ్డు పనులు చేయాలంటే ఈఎన్‌సీ అనుమతులు ఉండాలి. రాంనగర్ 80 ఫీట్ రోడ్డు నిర్మాణం కోసం ఈఎన్‌సీ అనుమతులు తెచ్చింది మనమే. అంతలోనే ఎన్నికల కోడ్ వచ్చింది. ఆ తర్వాత రోడ్డు పూర్తి చేసి దాన్ని కూడా వాళ్ల ఖాతాలో వేసుకుంటున్నారు.

నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో స్పెషల్ ఫండ్స్ రూ.25 కోట్లు తెచ్చా. రూ.7 కోట్లు ఖర్చు చేశాం. ఈ ప్రభుత్వం వచ్చాక పనులన్నీ రద్దు చేశారు. ఆ పనులకు అనుమతులు తీసుకోలేదని పరిస్థితిలో కూటమి ప్రభుత్వం ఉంది.

ఈ వాస్తవాలను మరోసారి ప్రజలకు తెలియజేద్దాం.

ఈనెల 20వ తేదీ నుంచి ప్రతి డివిజన్‌లో 'రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' ప్రారంభిస్తున్నాం. కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను చైతన్యవంతుల్ని చేయాలి.

మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య.

అమ్మ ఒడి పథకం రూపకల్పన చేసింది వైఎస్ జగన్. కానీ పుట్టపర్తి నియోజకవర్గ పర్యటనలో తల్లికి వందనం లోకేష్ మైండ్ నుంచి వచ్చిందని చంద్రబాబు చెబుతూ దుష్ప్రచారం చేస్తున్నారు. లోకేష్ మైండ్‌లో ఏం లేదు. అతడో అరాచక శక్తి. అతడికి రెడ్‌బుక్ రాజ్యాంగం తప్పితే ఏమీ తెలియదు.

రైతులు గిట్టుబాటు ధరలు లేవని ఆందోళన చేస్తుంటే వాళ్లను అసాంఘికశక్తులుగా 'దండుపాళ్యం బ్యాచ్'తో పోలుస్తారా?

గతంలో మేం చేసిన తప్పులు గ్రహించాం. ఇకపై రిపీట్ కాదు. కార్యకర్తలకే పెద్దపీట వేస్తాం

## గార్లదిన్నె లో సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి టిడిపి కార్యక్రమం

గార్లదిన్నె, జూలై 11 (అనంత ప్రభ)

గార్లదిన్నె లొ సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటికి టిడిపి కార్యక్రమం లో పాల్గొన్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబిక లక్ష్మీనారాయణ గారు, సింగనమల శాసనసభ్యులు శ్రీ బండారు శ్రావణి శ్రీ గారు.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాండు, శ్రీనివాసరెడ్డి, శ్రీ చంద్రశేఖర్ నాయుడు, శ్రీ ఇల్లూరు రామాంజనేయులు, ఇల్లూరు సుంక, శ్రీ తిరుమలేష్, శ్రీరాము, శ్రీ గుర్రం శ్రీనివాసు, బొగ్గుల వెంకటేష్, శ్రీ స్వాముల రాజన్న గారు, టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ గారు మాట్లాడుతూ తొలి అడుగు కార్యక్రమంలో ప్రభుత్వం చేస్తున్నటువంటి అనేక కార్యక్రమాల్ని వివరించడం జరిగినది. గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వంలో అనేక కార్యక్రమాలను, అభివృద్ధి కార్యక్రమాలని శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు చేస్తున్నారని ముఖ్యంగా తల్లికి వందనం కార్యక్రమంలో శ్రీ నారా లోకేష్ గారు విద్యా వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొస్తున్నారని, చదివించే ప్రతి తల్లికి తల్లికి వందనం కార్యక్రమం ద్వారా చదువు కోసం ఆర్థిక సహాయం చేస్తారని, ఇక్కడ మహిళల కోసం త్వరలో ఉచి%స్త్ర%త బస్సు ఏర్పాటు చేస్తున్నారని, ఎస్సీ ఎస్టీకి 100% డ్రిప్పు ఇరిగేషన్ అమలు చేస్తున్నామని, నా వంతుగా అనేది కార్యక్రమాలు ప్రజల కోసం చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఎంపీ గారు తెలియజేశారు.

సింగనమల ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ స్థానికంగా ఏమైనా సమస్యలుంటే వెంటనే తీరుస్తామని, మనం అన్ని రకాల పెన్షన్లు ప్రభుత్వ అందజేస్తున్నదని, ప్రతి మహిళలకు దీపం కింద మూడు సిలిండర్లు అందజేస్తున్నామని, విద్యా వ్యవస్థలో విద్యార్థులకు



అన్ని రకాల వస్తువులను ఉచితంగా అందజేస్తున్నానని, ఎంపీ గారు అంబికా ఫౌండేషన్ ద్వారా డిగ్రీ చదివిన విద్యార్థులకు పెద్ద ఎత్తున జాబ్ మేళా వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలియజేశారు

## ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు చేరాలన్నదే మా ధ్యేయం.. ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, జూలై 11 (అనంత ప్రభ)

కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సారత్యంలో ప్రజా పాలన ప్రజాసంక్షేమమే ద్యేయంగా ముందుకు వెళుతున్నామని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు వాటి ఫలాలు ప్రతి ఇంటికి అందేలా చూడాలన్నదే తమ అభిమతమని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలీ నేని సురేంద్రబాబు పేర్కొన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు గారి ఆదేశాలతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కళ్యాణదుర్గం రూరల్ మండలంలో నిగరుడాపురం ఎర్రంపల్లి నారాయణపురం బోయలపల్లి పలు గ్రామాల్లో ఎమ్మెల్యే సురేంద్రబాబు పర్యటించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు మహిళలు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు ముందుగా గరుడాపురం చెరువు కట్టపై ఉన్న వాల్మీకి మహర్షి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ కనకదాసు విగ్రహాలకు పూలమాలలు వేసి ముందుకు సాగారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తామని గ్రామంలో విద్యుత్ స్తంభాలు కూడా వారం రోజుల్లో అందజేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తామని ఆయా కాలనీలో సిసి రోడ్లు డ్రైనేజీలు వేయించి సమస్య లు లేకుండా చేసా-



-మని ఎమ్మెల్యే తెలియజేశారు గరుడాపురంలో నిస్సహాయ స్థితిలో పక్షపాతంతో బాధపడుతున్న వ్యక్తికి త్వరితగతిన వికలాంగ పింఛను మంజూరు చేయాలని అధికారులకు ఆదేశించారు నారాయణపురం గ్రామంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇక్కడికి వచ్చినప్పుడు చిన్నారులకు చదువుకు అయ్యే ఖర్చు తాను భరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని అంతే విధంగా నేడు విద్యార్థుల చదువు కోసం 1. 16 లక్షల రూపాయలు తన సొంత నిధులు నేరుగా పాఠశాలలకు జమ చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలియజేశారు అదేవిధంగా ఆ ఇద్దరి చిన్నారులకు తల్లికి వందనం కూడా వచ్చిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు ఇంకా ఎక్కడైనా సంక్షేమ పథకాలు రానివారు అందనివారు అధికారుల దృష్టికి తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం చేసుకోవాలన్నారు

## ఎరుకుల అశోక్ పై హత్యాయత్నం చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయండి - జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్

కూడేరు, జూలై 11 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని జల్లిపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం ఐదు గంటలకు ఎరుకల అశోక్ పై దాడి చేసిన వారిపై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించాలంటూ జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సాకే చిరంజీవి జరిగిన ఘటనపై తీవ్రంగా ఖండించారు.జల్లిపల్లి గ్రామంలో నిన్న 10-07-2025 గురువారం సాయంకాలం ఐదు గంటల ప్రాంతంలో ఎరుకల అశోక్ మరియు అదే గ్రామానికి చెందిన కురబ రామన్న మరియు చందు మరి కొంతమంది యువకులు క్రికెట్ ఆడడం జరిగింది.

ఆ క్రమంలో కురవ రామన్న బ్యాటింగ్ ఆడుతున్నారు. ఎరుకల అశోకు బౌలింగ్ చేస్తుండగా రామన్న అవుట్ అవ్వడం జరిగింది. అయితే కురవ రామన్న నేను అవుట్ కాలేదు నువ్వు అబద్ధం చెప్తున్నావు ఇరువురు మధ్య వాగ్వాదం జరిగింది. కురువ రామన్న అవుట్ అయినా నేను అవుట్ కాలేదు అంటూ మొండిగా వ్యవహరించడంతో చేసేది ఏమీ లేక అదే క్రమంలో ఎరుకల అశోకు ఒక పక్కన కూర్చోవడం జరిగింది. ఏ ఎందుకు కూర్చున్నావ్ నేను అవుట్ కాలేదు ఎరుకల.. కొడకా అంటూ కులాన్ని దూషిస్తూ కురవ రామన్న విచక్షణారహితంగా కొడుతూ చెప్పుల కాళ్లతో తంతు మరియు రామన్న చేతిలో ఉన్న క్రికెట్ బ్యాట్ తో ఎరుకుల అశోక్ తల మీద దాడి చేస్తుండగా అశోకు ఎడమ చేయి అడ్డం



పెట్టడంతో ఆ క్రమంలో అశోకు ఎడమ చేయి విరిగిపోయింది. మరియు ఏదో దురుద్దేశం పెట్టుకుని ఎరికల అశోక్ ను చంపడానికి ప్రయత్నించడంతో తీవ్ర గాయాలపాలై ...చేయి విరిగిన ఎరుకుల అశోక్ వెంటనే స్థానికులు చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎరుకల అశోక్ కు వైద్యం అందించిన ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్లు ఎడమ చేయి విరిగిపోవడం జరిగిందని తెలియజేశారు.మరి దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ కు తరలించాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సాకే చిరంజీవులు పోలీసు కోరారు

## ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జూలై 11 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలోని కూటమి సుపరిపాలన తొలి అడుగులో భాగంగా, కనేకల్ మండలం ఎర్రగుంట గ్రామంలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని యంగ్ డైనమిక్ లీడర్ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, కాలువ శ్రీనివాసులు తో కలసి ప్రారంభించారు మంత్రిపయ్యావుల కేశవ్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేశారు ప్రజలు గజ మాలతో సత్కరించారు..ఈ ముఖ్య కార్యక్రమానికి వైద్య శాఖా మాత్యులు సత్య కుమార్ యాదవ్ డుమ్మా కొట్టారు. ఆలాగే మంత్రులు టీ జీ భరత్, బీసి జనార్ధన్ రెడ్డి, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ లు సైతం డుమ్మా కొట్టారు.

ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రుల పనితీరుపట్ల అసహనం వ్యక్తం చేసిన సంగతులు తెలిసిందే. ప్రభుత్వ పథకాల ప్రచారానికి మంత్రులు దూరమా? లేక భారమా



అనే విమర్శలు ప్రజలు గుప్పిస్తున్నారు.ఇక మరో విషయం కూటమినాయకులు, కార్యకర్తలు సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమంలో గైర్హాజరీ అవుతున్నారనేది స్పష్టమవుతుంది.

ప్రజలకు సుపరిపాలనఅందించే సంకల్పంతోముఖ్యమంత్రి పెద్ద బాబు, చిన్న బాబులు, తండ్రి కుమారులు కష్ట పడుతుండగా మిగతా నేతలు కష్ట పెడుతున్నారు. కష్టాలు ఒకరివి సుఖాలుమరొకరివా అని జిల్లా ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు

AP 4PG 12 07 2025 SATURDAY qxp_Layout 1 11-07-2025 10:24 PM Page 2



## శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో అన్నదానం



యాడికి, జూలై 11(అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో ఆషాడ మాసం ఆషాడ పౌర్ణమి సందర్భంగా గురువారం శ్రీ పెద్దమ్మ తల్లిని వివిధ రకాల కూరగాయలు పండ్లతో శాకాంబరి అలంకరణగా అమ్మవారిని అలంకరించారు. శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శాకాంబరి అలంకరణలో అమ్మవారిని అలంకరించిన కూరగాయలతో ఆలయ కమిటీ వారు ఆషాడ మాసం మూడో శుక్రవారం సందర్భంగా దాదాపు 500 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, జూలై 11(అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రములోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించినట్లు ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్ తెలిపారు. బత్తల ప్రసాదు మాట్లాడుతూ బెంగళూరు వాస్తవ్యులు సోషల్ మీడియా ద్వారా అగాపే ఆశ్రమం గురించి చూసి విని తెలుసుకొని, ఆశ్రమాన్ని ప్రేమించి అందులో ఉంటున్న నిరాశ్రయులకు అన్నదానం ఏర్పాటు చేయాలని ఆశతో, యాడికి మండలానికి వచ్చి ఆశ్రమాన్ని సందర్శించి ఆశ్రమంలోని వారికి భోజనాలు ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ లారెన్స్ , పాస్టర్ జాన్ రవి, పాస్టర్ సీమోను, పాస్టర్ ప్రకాష్ పాల్గొన్నారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్ ఆశ్రమంలోని వారంతా వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## కళ్యాణదుర్గం మున్సిపాలిటీకి 1 70 లక్షలతో వీధిలైట్లు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే సురేంద్రబాబు



కళ్యాణదుర్గం, జూలై 11 (అనంత ప్రభ)

కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో గత ఐదు సంవత్సరాలు ఒక్క వీధిలైట్లు కూడా వేయించకుండా పట్టణాన్ని అందాకారం చేశారని చీకటి కళ్యాణదుర్గంగా నెట్టివేశారని కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్రబాబు పేర్కొన్నారు అటువంటి కళ్యాణదుర్గం మున్సిపాలిటీని దాతలు సహకారంతో ఆ చీకట్లను తొలగించి దుర్గాన్ని వెలుగులోకి తీసుకొస్తున్నామని మున్సిపాలిటీకి దాదాపు 110 ఎల్ఈడి బల్బులను 1 70 లక్షలతో వెచ్చించి వీధిలైట్లను ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి వైస్ చైర్మన కోనంకి రాజశేఖరసీనియర్ పార్టీ నాయకులు మోరేపల్లి మల్లికార్జున మున్సిపల్ కమిషనర్ వంశీ భార్గవ్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మళ్లీ రెండోసారి. యూనియన్ అధ్యక్షునిగా సంజీ గౌడ



మడకశిర, జూలై 11 (అనంత ప్రభ)

కొత్తగా ఎన్నుకోబడిన సంజీ గౌడ ప్రెసిడెంట్ అన్న కొత్తగా మళ్లీ యూనియన్. సభ్యులను ఎన్నుకోబడినది.. గౌరవ అధ్యక్షులుగా. నరసింహమూర్తి బర్గూర్

మళ్లీ రెండోసారి. యూనియన్ అధ్యక్షునిగా.బిజె.. సంజీవ గౌడ్. వైస్ ప్రెసిడెంట్ గా. కె. రవి. సెక్రటరీగా.ఎస్. సైపుల్ల.. కోశాధికారులుగా. సి. సోమశేఖర్. భాస్కర్. జాయింట్ సెక్రెటరీగా. అనిల్ కుమార్. ఈసీ మెంబర్స్ గా. దాదు. నంద. సీనా. నరసింహ. లక్ష్మీనారాయణ. సురేష్. చెన్నకేశవులు. కొత్తగా యూనియన్ను ఏర్పాటు చేయడం జరిగింది

## మళ్లీ రెండోసారి. యూనియన్ అధ్యక్షునిగా సంజీ గౌడ



మడకశిర, జూలై 11 (అనంత ప్రభ)

కొత్తగా ఎన్నుకోబడిన సంజీ గౌడ ప్రెసిడెంట్ అన్న కొత్తగా మళ్లీ యూనియన్. సభ్యులను ఎన్నుకోబడినది.. గౌరవ అధ్యక్షులుగా. నరసింహమూర్తి బర్గూర్

మళ్లీ రెండోసారి. యూనియన్ అధ్యక్షునిగా.బిజె.. సంజీవ గౌడ్. వైస్ ప్రెసిడెంట్ గా. కె. రవి. సెక్రటరీగా.ఎస్. సైపుల్ల.. కోశాధికారులుగా. సి. సోమశేఖర్. భాస్కర్. జాయింట్ సెక్రెటరీగా. అనిల్ కుమార్. ఈసీ మెంబర్స్ గా. దాదు. నంద. సీనా. నరసింహ. లక్ష్మీనారాయణ. సురేష్. చెన్నకేశవులు. కొత్తగా యూనియన్ను ఏర్పాటు చేయడం జరిగింది

## 'రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' పోస్టర్లు ఆవిష్కరణ



అనంతపురం, జూలై 11(అనంత ప్రభ)

స్థానిక అనంతపురంలోని ఆపిల్ గార్డెన్స్‌లో అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో 'రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' పై ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశం లో, ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ , వైఎస్ఆర్‌సీపీ అనంతపురము జిల్లా అధ్యక్షులు శ్రీ అనంత వెంకటరామిరెడ్డి , వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు శ్రీ నరేష్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మొదటగా 'రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' పోస్టర్లు ఆవిష్కరణ చేశారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ, ఓటు కోసం అపద్దపు హామీల మేనిఫెస్టోని రాష్ట్ర ప్రజలకు చూపించి, కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఒకటిన్నర సంవత్సర కాలం గడుస్తున్నా, ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని పట్టించుకోకుండా, హామీలను నెరవేర్చకుండా, రాష్ట్ర ప్రజలను మోసం చేసిన ఘనత చంద్రబాబు గారికే దక్కుతుందని తెలియజేశారు. కానీ గత ప్రభుత్వంలో జగనన్న సంక్షేమ క్యాలెండర్ ప్రకారం చెప్పిన పథకాన్ని, చెప్పిన తేదీకి అమలు చేస్తూ, లబ్దిదారుల ఖాతాలకు నేరుగా బటన్ నొక్కి నగదు జమ చేసేవారు. ఈ విషయాలను క్షుణ్ణంగా ప్రతి వైసీపీ కార్యకర్త 'రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' కార్యక్రమంతో ప్రజలందరికీ, గడప గడపకూ చేరవేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురము నగర పాలక సంస్థ మే-యరు, డిప్యూటి మేయరు, కార్పొరేటర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, వైసీపీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, వైసీపీ అనుబంధ సంఘాల నాయకులు మరియు పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం





యాడికి, జూలై 11(అనంత ప్రభ)

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన పూ-ర్తయిందని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు వెళుతున్నదని యాడికి మండల టిడిపి నాయకులు అన్నారు. తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా యాడికి బీసీ సెల్ కన్వీనర్ తిరంపురం నీలకంత, యాడికి టౌన్ అధ్యక్షుడు వెలిగండ్ల ఆదినారాయణ, టిడిపి నాయకులు విశ్వనాధ్, గుండా నారాయణస్వామి, యాడికి పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ మా-యకుంట్ల నారాయణస్వామి ఆధ్వర్యంలో యాడికి మండల కేంద్రంలోని చౌడేశ్వరి కాలనీలో 83 మరియు 85వ బూత్ నందు ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ, తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కొరకు శ్రమిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల రంగస్వామి, కూనా వెంకటస్వామి, వంకం రాజు, సింహాల వీరాంజనేయులు, ముస్టూరు పురుషోత్తం, వీరేష్, లక్ష్మీనారాయణ, దేవరాజు, పల్లా ఆంజనేయులు, సింహాల భాస్కర్ తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## తలారి రంగయ్య చిల్లర రాజకీయాలు మానుకో.. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు



కళ్యాణదుర్గం, జూలై 11 (అనంత ప్రభ)

గత వైసిపి ప్రభుత్వంలో అనేక అవినీతి అక్రమాలు తో మునిగిపోయి ప్రజా సంక్షేమమే గాలికి వదిలేసి ఐదు సంవత్సరాలు సమస్యలు పట్టించుకోకుండా నిద్రపోయిన తలారి రంగయ్య నోరు అదుపులో పెట్టుకుని జాగ్రత్తగా మాట్లాడు నీ చిల్లర రాజకీయాలు చేయొద్దు అంటూ కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్రబాబు వైసిపి మాజీ ఎంపీ తలారి రంగయ్య పై తీవ్రంగా మండిపడ్డారు శుక్రవారం తెలుగుదేశం పార్టీ తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు ఓ సందర్భంలో వైసిపి నాయకుల పై విమర్శలు గుప్పించారు మీ పార్టీ నాయకులు దొంగసారా అమ్మి డబ్బులు దోచుకున్నారని గత ఐదేళ్లు అధికారంలో ఉ ఒడి కూడా ప్రజా సంక్షేమం పట్టించుకోని నువ్వు నా గురించి కానీ నా కంపెనీ గురించి గానీ వ్యక్తిగతంగా మాట్లాడితే ఖబడ్దార్ రంగయ్య అని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయమని మా నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఆదేశాలు ఇచ్చారని అందుకు అనుగుణంగానే మేము పనిచేస్తున్నామని రంగయ్య అన్ని తెలుసుకుని మాట్లాడాలని మీ ఇంటికి వచ్చి కుర్చీలో కూర్చుని మాట్లాడే దమ్ము ధైర్యం నాకు ఉందని నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలన్నారు టికెట్ కోసం పార్టీలు మారిన వ్యక్తి మాటలు విని వ్యక్తిగత విమర్శలు చేయడం అంత మంచిది కాదని రంగయ్యను హెచ్చరించారు మీ ప్రభుత్వంలో ఐదేళ్లలో కొండలు గుట్టలు కూడా వదలకుండా చివరికి గుడులు ఉన్న కొండలు సైతం తవేశారని మీ వైసీపీ సర్పంచులు మా తెలుగుదేశం పార్టీలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు అంటే మా కూటమి ప్రభుత్వం ఎంత నిక్కచ్చిగా ప్రజాసంక్షేమం కోసం పనిచేస్తుందో తెలుసుకో రంగయ్య అని ఎమ్మెల్యే సురేంద్రబాబు ఘాటుగా హెచ్చరించారు

## తమలపాకు తోట రైతులను ఆదుకోండి




యాడికి, జూలై 11 (అనంత ప్రభ)

పెద్దవడుగూరు మండలము కిష్టిపాడుకు చెందిన రైతు ఆదిరంగారెడ్డి తమలపాకు తోటను రైతుసంఘముసీనీయర్ నాయకులు వై సూర్యనారాయణరెడ్డి, రైతుసంఘముజిల్లా ఉ ఫాద్యక్షులు వి.వెంకటరాముడుయాదవ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ తాడిపత్రి నియోజకవర్గములో కిష్టిపాడు, రాయలచెరువు గ్రామాలలో దాదాపు 200 ఎకరాలలో తమలపాకు తోటలు సాగుచేయడము జరుగుతున్నదని, గిట్టుబాటు ధర, పోత్సహకాలు ప్రభుత్వము నుండి ఏ మా-త్రము లేదని ఒక ఎకరా తమలపాకు తోట సాగుచేయాలంటే నాలుగు నుండి అయిదు లక్షల వరకు ఖర్చు అవుతున్నది, కాని రైతులకు వ్యాపారస్థులు ఒక గంప 150 ఆకులతో 30 కట్టలకు 200 రూపాయల నుండి 250రూపాయలు మా-త్రమే ఇస్తున్నారు కాని వ్యాపారస్థులు మాత్రము ఒక కట్ట 100 రూపాయలు పైన అమ్మి సోమ్ము చేసుకుంటున్నారు, కావున ప్రభుత్వము తమలపాకు తోట రైతులకు సబ్సీడీలు అందించి ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించి అదుకోవాలని లేకుంటే తమలపాకు తోటరైతులు సాగును వదలి ప్రత్యామ్నయ పంటలు వైపు పోయే అవకాశం ఉందని, కావున భవిష్యత్తులో తమలపాకు తోటలు కనుమరుగుయ్యే ప్రమాదము పొంచి ఉన్నది, కావున క్షేత్రస్థాయిలో ఉద్యాన శాఖ అధికారులు పరిశీలించి తమలపాకు తోటరైతులను అదుకోవాలని ఏపి రైతు సంఘము తరపున డిమాండ్ చేస-్తున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమములో తాడిపత్రి నీయోజకవర్గ అద్యక్ష కార్యదర్శులు ఆదినారాయణ, ఓబిరెడ్డి, సీపీఐ వడుగూరు మండల సహయ కార్యదర్శి పోలారంగస్వామి, అల్లాబకాష్, బద్దెల రామాంజినేయులు, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆలయాన్ని ప్రతి రోజు పరిశుభ్రంగా వుంచ్చు తున్న పూజారి





కళ్యాణదుర్గం, జూలై 11 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రంలోని బొమ్మగానిపల్లి గ్రామంలో నీ సీతా రామస్వామి ఆలయంలోని పూజారి తనకు వస్తున్నా దుపదీప నైవేద్యం జీతం నుండి ఆముదం అగర్ ఒత్తిలు గంధం పసుపు కుంకుమ వాటికీ ఖర్చులు పెడుసు మరి శనివారం పండగలు పబ్బులు పుణ్యమి అమావాసులు కు ఖర్చులుపెడుతూ నైవేద్యలు మరియు భజనకార్యక్రమాలు నిర్వహిస్తూ వారికీ ప్రసాదాలు టీ. కాపీలు. బొరుగులు ఇలాంటివి ఏర్పాటుసేస్తూ గ్రామంలో అందరికి చేదోడు వాదోడు గా ఉంటుంనాడు దీనిని సహించలేని కొందరు తాను ఉండకూడదంటూ కమిషనర్ వరకూ వెళ్లారని తాను ఈ రోజు మాకూవిషయం తెలుపరంజరిగింది ఇది ఇలా ఉ ంటేతనుమాత్రం ఏమాత్రం బయపండా ధైర్యంగా పూజలునిర్వహిస్తూ గుడిదగ్గరకూడా కలుపుమొక్కలు ఇలాంటివి లేకుండా క్లిన్నుసేస్తూ మిగతా దుపదీప అర్చకులు కూడా ఇతన్ని ఆదరషంగా తీసుకోని జీవించేలా ఇతనిమాటలు ఉన్నాయి

ఎవ్వరు ఎక్కడికి పోయిన రాముడు మనదగ్గరే ఉన్నాడుగా అతనికీ తెలుసుగా ఎవరు ఏంటి అన్నది మనకెందుకు భయ-ఎము ఆయనే అన్నీ సూసుకొంటాడు అంటున్న పూజారి

## ప్రపంచ జనాభా దిన స్వామి నిర్వహించిన పిహెచ్సి వైద్య సిబ్బంది




కూడేరు, జూలై 11 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు శుక్రవారం రోజున ప్రపంచ జనాభా దినోత్సవా న్ని వైద్య సిబ్బందితో కలిసి నిర్వహించారు. అనంతరం బాల్యవివాహాలు చేయకూడదు, స్త్రీ వివాహ వయస్సు 18సం "బిడ్డ కు బిడ్డ వ్యవది కనీసం 3సం "పాటించాలి. గర్భిణీ స్త్రీలకు ప్రతి నెల 9వ తేదీన"ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ "పథకం ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూడేరు నందు డాక్టర్ అన్నీ రకాల రక్త పరీక్షలు మరియు చికిత్స చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగినది. అదేవిదంగా అవసరం ఉ న్న గర్భిణీ స్త్రీలకు ఉచితంగా స్కానింగ్ సెంటర్స్ కు రెఫర్ చేయడం జరిగినది. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది బాల సరోజ సి హెచ్ ఓ సూపర్ వైజర్స్ రవీంద్ర, యశోద మరియు యం యల్ హెచ్ పి లు, ఆశాలు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం



ఉరవకొండ, జూలై 11 (అనంత ప్రభ)

ఉరవకొండ మండల రాకెట్ల లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు శుక్రవారం రోజున ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పీహెచ్సీ డాక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ప్రణాళికబద్ధమైన మాతృత్వం కోసం గర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం మరియు అంతరం అనే నినాదంతో రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం డాక్టర్ పావని ఆధ్వర్యంలో నిర్వహించరు.ఈ సందర్భంగా సిహెచ్ఓ నాగరంగయ్య , డెప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్ ఎం డి షఫీ మాట్లాడుతూ బిడ్డకు,బిడ్డకు ఎడం కోసం కండోమ్ లు అంతర ఇంజక్షన్ మధ్యంతర (ఐ. యు. సి. డి) గర్భనిరోధక మాత్రలు మొదలగునవి వాడవలసినదిగా సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ స్వర్ణలత, స్టాఫ్ నర్సులు, ఫార్మసీ ఆఫీసర్ మంగమ్మ, ఎల్టి. విజయప్రసాద్, గౌస్ పీరా మొదలగువారు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలిఅడుగు, "ఇది మంచి ప్రభుత్వం"



ఆత్మకూరు, జూలై 11 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల కేంద్రంలోని శు క్రవారం రోజున రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు ఆత్మకూరు ఇంచార్జ్ బాలాజీ సూచన మేరకు మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు మరియు స్థానిక తెదేపా నాయకులు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం తో కూటమి ప్రభుత్వంలో ప్రజలకు జరిగినటువంటి మేలును అభివృద్ధి సంక్షమాన్ని ఇల్లు ఇల్లు తిరుగుతూ లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి కర పత్రాలను పంపిణీ చేస్తూ జరిగిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించే కార్యక్రమాన్ని చేపట్టారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలను పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రంలో తెదేపా ప్రభుత్వం ప్రజలకు చేసినటువంటి మంచిని జరిగినటువంటి మేలును, జరగబోయే అభివృద్ధిని కూడా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గంత శ్రీనివాసులు, నాయి బ్రాహ్మణ రాష్ట్ర సాధికార సభ్యులు మరియు యూనిట్ ఇంచార్జ్ ఆత్మకూరు ఆనంద్,ప్రభాకర్ రెడ్డి, నారాయణ, స్థానిక తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి హాకీ పోటీలకు అనంతపురం జిల్లా క్రీడాకారిణిలు



అనంతపురం, జూలై 11 (అనంత ప్రభ)

హాకీ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 3వ తేదీ నుండి 14వ తేదీ వరకు జారా□ండ్ రాజధాని రాంచి లో జరుగుతున్న 15వ జాతీయస్థాయి సబ్ జూనియర్ మహిళల హాకీ పోటీలలో పాల్గొనబోయే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు అనంతపురం జిల్లా కు చెందిన లక్ష్మి ఎంపికయ్యారు. అలాగే కాకినాడ జరిగే జూనియర్ జట్టుకు స్వీటీ ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారిణి లను హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ సత్యసాయి జిల్లా జనరల్ సెక్రెటరీ బి. సూర్యప్రకాష్, అనంతపురంజిల్లా సెక్రెటరీ అనిల్. పీడీ నాగరాజు గ్రామపెద్దలు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేసారు.

## మంత్రి కేశవ -కాలువ అభివృద్ధి పనుల పరిశీలన.



ఉరవకొండ, జూలై 11 (అనంత ప్రభ)

ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, రాయదుర్గం ప్రభుత్వవిప్ కాలువ శ్రీనివాసులు శుక్రవారంపలు అభివృద్ధి పనులను పరిశీలించారు. జిల్లా లోని రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని కనేకల్ మండలం ఎర్రగుంట గ్రామం 137 కిమీ దగ్గర హై లెవెల్ మెయిన్ కాలువఅండర్ టన్నల్ పనులను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులను వివరాలు అడిగి తెలుసు కున్నారు.పనులను నాణ్యతతో చేయాలని, వేగవంతం గా చేయాలని ఆదేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమం లో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## పంచాయితీల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి



ఉరవకొండ, జూలై 11 (అనంత ప్రభ)

గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపీడీవో రవి ప్రసాద్ సూచించారు. జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం ప్రిన్సిపాల్, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వ హణాధికారి ఆదేశాల మేరకు, శుక్రవారం ఉరవకొండలో 2023 – 24 సంవత్సరం పంచాయితీ అభివృద్ధి సూచికలపై శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రవి ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామపంచాయతీలకు విడుదల చేస్తున్న నిధులను సద్వినియోగం చేసి, పంచాయితీలలో అభివృద్ధి పనులను చేపట్టాలని పిలుపునిచ్చారు. పంచాయితీలకు వచ్చే 15వ ఆర్థిక సంఘం, జనరల్ ఫండ్స్, జలజీవన్ మిషన్ నిధులతో గ్రామాల అభివృద్ధి చేపట్టడానికి కృషి చేయాలన్నారు. అభివృద్ధి పనుల కోసం ఏ నిధులతో ఖర్చు పెడతారో, వాటి గురించి రికార్డులలో ఎప్పటికప్పుడు పొందపరచాలన్నారు.

## శ్రీ వాసవి మాతకు 101 రకాల ప్రత్యేక నైవేద్యాలు





ఉరవకొండ, జూలై 11 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆషాడ మాసం సందర్భంగా రోజుకో రూపంలో భక్తులకు దర్శన భాగ్యం కలిగించేలా శ్రీ వాసవి మాతను ప్రత్యేకమైన అలంకరణలతో నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు. ఆషాడ మాసం మూడవ శుక్రవారం సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి మాతకు 101 రకాల ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు భక్తులు తమ ఇండ్లలో ప్రత్యేకంగా తయారు చేసిన నైవేద్యాలు తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. అమ్మవారికి శ్రీ లలితా సహస్ర స్తోత్రం పారాయణం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ కమిటీ వారు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు పంచిపెట్టారు. యాడికి ఆర్యవైశ్య సంఘం మరియు ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు

## పంచాయతీ ప్రయోజన సూచిక పురోగతి పై సమావేశం




కూడేరు, జూలై 11 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం యందు,మండల స్థాయి శిక్షణ సమావేశము నిర్వహించడం జరిగినది. ఇందులో ముఖ్యంగా పంచాయతీల అభివృద్ధిపై తొమ్మిది సూచనలు గ్రామ పంచాయతీలు స్వతహాగా పరిపాలించుటకు కావలసిన వనరులు ఏర్పాటు చేసుకోవడం,గ్రామపంచాయతీల పరిశుభ్రత పచ్చదనం ఇంకా గ్రామపంచాయతీ అభివృద్ధి కావలసిన విషయంలన్నీ చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో కుళాయి స్వామి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మండల స్థాయి అధికారులు పాల్గొనడం జరిగింది

## కూటమి ప్రభుత్వంలో పయ్యావుల సోదరుల ఆధ్వర్యంలో ఉరవకొండలో అభివృద్ధి పరుగులు



ఉరవకొండ, జూలై 11 (అనంత ప్రభ)

ఉరవకొండ గ్రామం ఇంద్రనగర్ ఫస్ట్ రోడ్డు నుండి ఇందిరా నగర్ లో ఉండే మొత్తం స్కూల్ కి వెళ్లే పిల్లలు మరియు బస్టాండ్ కి వెళ్లే పెద్దలు ముసలి వాళ్లు కాలువలపై ఉన్న బండలు వలన ఎన్నోసార్లు ఇబ్బందులకు గురి కావడం జరిగింది. అంతేకాదు ఎంతోమంది పడుతూ లేస్తూ వెళ్లేవారు కాలువపై ఉన్న బండను తీసివేసి అక్కడ కల్వర్టు వేయించాలని గత ప్రభుత్వంలో ఎన్నోసార్లు పంచాయతీ అధికారులను కోరడం జరిగింది.మరియు పేపర్ కు రావడం కూడా జరిగింది.కానీ గత ప్రభుత్వంలో అధికారులు గానీ నాయకులలో గానీ ఎటువంటి చలనం లేదు కానీ కూటమి ప్రభుత్వంలి ఏర్పడిన తర్వాత మన ఆంధ్ర రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌లి అన్నగారు మరియు పయ్యావుల శ్రీనివాసులులి అన్నగారి చొరవతో ఇక్కడ కల్వర్టులి తో పాటు రోడ్డు కూడా వేయించడం జరిగినది. అందుకుగాను కాలనీ ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు అలాగే పయ్యావుల సోదరులకులి ధన్యవాదములు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ మీనుగా రామాంజనేయులు, బూత్ కన్వీనర్లు చంగల వీరేష్ బాబు, చెంగల మోహన్, కటికం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థి జేఏసీ అధ్యక్షులుగా పురుషోత్తం



ఉరవకొండ, జూలై 11 (అనంత ప్రభ)

విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉరవకొండ పట్టణంలో ఆర్ అండ్ బి బంగ్లా లో శుక్రవారం సమావేశం నిర్వహించారు. విద్యార్థుల సమస్య పరిష్కారం విషయానికై నూతన విద్యార్థి జేఏసిని ఎన్నుకున్నారు. విద్యార్థి జేఏసీ ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షులుగా సాకే పురుషోత్తం. ఉపాధ్యక్షులుగా కే భీమేష్. ఉపాధ్యక్షులుగా పృథ్వీరాజ్. ప్రధాన కార్యదర్శిగా హిరణ్య. కార్యదర్శిగా. జి భాస్కర్. వర్కింగ్ ప్రెసిడెంట్గా. జై కుమార్ స్వామి . కోశ అధికారిగా ముండ్ల రాము. అధికార ప్రతినిధిగా. ఎస్ గణేష్. ఆర్గనైజేషన్ సెక్రటరీగా మనవుల నగేష్. కార్యవర్గ సభ్యులుగా ఎరుకుల మహేంద్ర ఎం ధనంజయ రామాంజనేయులు. చెన్నకేశవులు బీ.ప్రిన్స్ ఉరవకొండ నియోజకవర్గ విద్యార్థి జేఏసీ సలహాదారులుగా మీనుగా మధు ప్రసాద్ సాకే రమేష్. నల్ల పోతుల రాజశేఖర్ లను ఎన్నుకున్నారు . జేఏసీ యొక్క ముఖ్య ఉద్దేశం ఉరవకొండ నియోజకవర్గంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రభుత్వ హాస్టల్స్ లో మౌలిక వసతులు, దూర ప్రాంతాలు నుండి స్కూళ్లకు కాలేజీలకు రావడానికి ఆర్టీసీ బస్సు సౌకర్యాలు కల్పించాలి , గురుకుల పాఠశాలలో కనీసం మౌళి కోసం లేకుండా విద్యార్థు ఇబ్బందులు గురవుతున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల కళాశాలలో అధిక ఫీజులో నియంత్రణ కోసం, ప్రైవేట్ స్కూల్లో డొనేషన్స్ వ్యతిరేకంగా కేజీబీవీ,గురుకుల పాఠశాలలో అడ్మిషన్ పెంపు, మౌలిక వసతులు విషయం, ప్రైవేట్ స్కూల్ బస్సులో కండిషన్ లేకుండా నడుపుతున్నటువంటి స్కూల్ బస్సులను వెంటనే సీజ్ చేయాలి ,గిరిజన గురుకుల పాఠశాలకి పక్క భవనం కట్టించాలి ,ఉరవకొండ నియోజకవర్గంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల కోసం ఒక కోచింగ్ సెంటర్ ని ఏర్పాటు చేయాలి ,ముష్టూర్ లో ఉన్నటువంటి మోడల్ స్కూల్ కు రోడ్డు సౌకర్యం కల్పించాలి విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాము. ఈ సమావేశంలో ఎం గోపీచంద్ ఎం మురళి తదితరులు పాల్గొనడం జరిగింది

## "ప్రణాళిక బద్ధమైన కుటుంబం శ్రేయస్కరం " డా.ఈ.బీ.దేవి.డి యం హెచ్ ఓ



అనంతపురం, జూలై 11 (అనంత ప్రభ)

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగినది , ఈ కార్యక్రమం ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి , డాక్టర్ ఈబీ దేవి జెండా ఊపి ప్రారంభించారు,

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము జూలై 11, వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భముగా వివిధ ప్రచార కార్యక్రమాలు జరుపుకోవడం జరుగుతుందని ఈ సంవత్సరం థీమ్ , "ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం, గర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం మరియు అంతరం, అవసరమని ప్రజలలోకి తీసుకెళ్లడానికి , వివిధ ప్రచార కార్యక్రమాలు, జిల్లా వ్యాప్తంగా, బ్యానర్లు, పోస్టర్లు మరియు మీడియా ఉపయోగించి జిల్లా వ్యాప్తంగా వారం రోజులపాటు జరుపుకోవడం జరుగుతుందని

ప్రస్తుతము యువ జనాభా సంఖ్య తగ్గుతున్న కారణంగా ప్రతి ఒక్క దంపతులు , తప్పనిసరిగా సంతానాన్ని పొందాలని తద్వారా ఆరోగ్యవంతమైన యువ జనాలు పెరిగి దేశానికి అవసరమగు పౌరులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు,

అంతేకాక బాల్యవివాహాలు పూర్తిగా అరికట్టాలని దంపతులు ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం, గర్భదారుల మధ్య ఆరోగ్యకరమైన సమయం మరియు అందరం పాటించాలని తద్వారా ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మ ఇవ్వడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు,

క్రమబద్ధమైన గర్భవతుల పరీక్షలు, పోషకాహారం ,ఆస్పత్రి ప్రసవాలు, నవజాతశిశు సంరక్షణ, తల్లిపాలు అనుబంధ ఆహారం వంటి వాటి ఆవశ్యకతను తల్లులకు తెలియజేసి మాతృ శిశు మరణాలు అరికట్టడానికి ఆరోగ్య సిబ్బంది దీక్షతో పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ జిల్లాలో, ముగ్గురు పిల్లలు కలిగిన దంపతులకు లాటరీ ద్వారా, ఎంపిక చేసి వారికి, కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతి పాటించిన వారికి ఇద్దరికీ చొప్పున 5000 రూపాయలు, కుటుంబ నియంత్రణ శ్వాసత పద్ధతులు చేసుకున్న వారికి ఒక్కరికి 5000 రూపాయలు, గైనకాలజిస్ట్ కు 8000 రూపాయలు, ఏ యన్ యం లకు ,యం ఎల్ హెచ్ పి లకు ,ఆశాలకు ,ఆర్ యం ఎన్ సి ఎస్ కౌన్సిలర్స్ లకు ఒకొక్కరికి 2500 పారితోషికం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ మహ్మద్ రఫీ , ఎచ్ ఈ ఈ ఓ నాగరాజు,డెమో త్యాగరాజు , డిప్యూటీ ఎచ్ ఈ ఓ గంగాధర్ ,పి యం ఓ నాగన్న ,సునీల్ ,లక్ష్మీనరసమ్మ, వేణు ,వెంకటేష్ , కిరణ్ తదితరులు పాల్గొన్నారు


## జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల విద్యార్థులకు " యాంటీ డ్రగ్ అవేర్నెస్ "పై అవగాహన"



అనంతపురం, జూలై 11 (అనంత ప్రభ)

అనంతపురం మూడవ పోలిస్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్.శాంతిలాల్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల విద్యార్థులకు " యాంటీ డ్రగ్ అవేర్నెస్ " పై త్రీటౌన్ పోలీసులు అవగాహన చేశారు%స్త్ర% నాశనమవుతాయన్నారు. మత్తు పదార్థాల జోలికెళ్లకుండా చదువుపై దృష్టి సారించాలన్నారు. ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉద్యోగాలే లక్ష్యంగా ఇప్పటి నుండీ సిద్ధం కావాలన్నారు. మత్తు పదార్థాలకు అలవాటుపడితే దేహాన్ని మనకు తెలియకుండానే అవి పీల్చిపిప్పి చేస్తాయి. అంతేకాదు తనపై నియంత్రణ కోల్పోయి విచక్షణారహితంగా ప్రవర్తించేలా చేస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల జోలికెళ్ల రాదని సి.ఐ తెలియజేశారు

## ఇదేనా సుపరిపాలన? అధికారులు విధులకు డుమ్మా అవస్థల్లో ప్రజలు.



ఉరవకొండ, జూలై 11 (అనంత ప్రభ)

ఉరవకొండ తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న రెవెన్యూ అధికారులు శుక్రవారం విధులకు డుంబా కొట్టారు. వారు ఇష్టారాజ్యంగా విధులు నిర్వర్తిస్తున్నారు. తద్వారా ప్రజలు లబ్ధిదారులు ఇబ్బందుల పాలవుతున్నారు. ఇదేనా సుపరిపాలన అంటూ బాధితులు గోడు వెల్లబోసుకున్నారు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ గురువారం నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశానికి హాజరు కావడంతో తమ పనులు పూర్తిగా నిర్వహించినట్లు వారు ఫీలవుతున్నారు. యధావిధిగా పనులు సక్రమ విధులను నిర్వర్తించటం లేదని విమర్శలు పెద్ద ఎత్తున వెల్లువెత్తుతున్నాయి. కార్యాలయానికి హాజరైన లబ్ధిదారులకు కాలి కుర్చీలే దర్శనం ఇస్తాయి. వారి గోడు ఎవరికి చెప్పుకోవాలన్నది మీ మాంస.

ఆర్థిక మంత్రి డైనమిక్ లీడర్ పయ్యావుల కేశవ్ సేవలు అమరావతికి పరిమితమయ్యాయి. ఆయన సోదరుడు అనారోగ్య సమస్యలతో సతమతవవుతున్నారు. ఈ నేపథ్యంలో వివిధ శాఖల అధికారులు తమను ఎవరు ప్రశ్నిస్తారులే అనే భావములు సర్వత్రావెల్లువెత్తుతున్నాయి.

వేలాది రూపాయలు జీతాలు పుచ్చుకొని ఇష్టారాజ్యంగా అధికారులు విధులు నిర్వర్తిస్తున్నారు. కష్టపడి పని చేసే ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లులు చెల్లింపులో చొరవ చూపరు, ఆయా శాఖల కార్యాలయాలకు హాజరయ్యే లబ్ధిదారులు నిత్యం అధికారుల కోసం పడిగాపులు కాస్తున్నారు. ఇక పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఇచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన పరిష్కరించిన పాపానికి వెళ్లరు. మొక్కుబడిగా ప్రతి సమస్యను పరిష్కరించినట్లు ముగింపు సందేశాలను పంపిస్తున్నారు. అధికారుల పనితీరు మారాలి. అందుబాటులో లేని అధికారులపై మంత్రివర్యులు నిరంతర సమీక్ష చేయాల్సి నా అవసరం ఎంతైనా ఉంది. మంత్రి ముఖస్తుతి కోసం ఒకలా కార్యక్రమం ముగిసిన పేమట మరోలా వ్యవహరించే అధికారుల తీరుపై మార్పు ఎంతో అవసరం ఉంది.

కాగా అవినీతి, అక్రమాలను, ఎండగట్టాల్సిన రెండు వామపక్ష పార్టీలు సైతం అధికారుల లోపభూయిష్ట చర్యలపై చర్యలు తీసుకోవడంలో ఒత్తిడి తేవడంలో నిద్ర మత్తులో జోగుతున్నాయి. ఇప్పటికైనా వామపక్షాలు మేల్కొని, జిల్లా అధికారులు స్పందించి మెరుగైన సేవలు అందించి నిజమైన సుపరిపాలనకు నాంది పలికి ముఖ్యమంత్రి, ఆయన తనయుడు పెద్ద చిన్న బాబుల సంకల్పం నెరవేరే దిశగా అడుగులు వేస్తారనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ముందడుగు ఆర్పీలకు ట్యాబ్లెట్లు పంపిణీ చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్



ధర్మవరం, జూలై 11 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిజిటల్ మార్పులకు చొరవ తీసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం, స్మార్ట్ గవర్నెన్స్ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తోంది. ఈ దిశగా, శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మున్సిపాలిటీలో గల సంజయ్ నగర్‌లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి గౌరవనీయులు శ్రీ సత్యకుమార్ యాదవ్ గారు, రిసోర్స్ పర్సన్స్ (ఆర్పీలు) కు డిజిటల్ ట్యాబ్లెట్లు పంపిణీ చేశారు.

ఈ ట్యాబ్లెట్ల పంపిణీ, రాష్ట్ర ప్రభుత్వ డిజిటల్ సాధికారత పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. ఫీల్డ్ లెవల్లో పనిచేస్తున్న ఆర్పీలు ఈ ట్యాబ్లెట్ల సహాయంతో డేటా సేకరణను క్రమబద్ధీకరించగలుగుతారు. సేవల ట్రాకింగ్‌ను మెరుగుపరచగలుగుతారు. ముఖ్యంగా ఆరోగ్యం, పారిశుధ్యం, సంక్షేమ పథకాలు వంటి రంగాల్లో ప్రభుత్వ శాఖలు మరియు ప్రజల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయగలుగుతారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ %–% టెక్నాలజీ విలాసం కాదు ఇది అవసరం. ఈ ట్యాబ్లెట్లు మన అట్టడుగు బృందాలను ప్రజలకు వేగంగా, మెరుగ్గా మరియు మరింత పారదర్శకంగా సేవలు అందించడంలో సాధికారత కలిగించే సాధనాలు. ప్రతి సమస్యకూ రియల్ టైమ్‌లో పరిష్కారం చూపించేందుకు ఈ టెక్ టూల్స్ ఉపయోగపడతాయి. మాన్యువల్ వ్యవస్థల్లో ఉండే జాప్యాలను తగ్గించేందుకు ఇవి చక్కటి పరిష్కారంగా నిలుస్తాయి అని పేర్కొన్నారు. ఆర్పీలు ఇప్పుడు తమ రోజువారీ ఫీల్డ్ సందర్శనల్లో లబ్ధిదారుల అభిప్రాయాలను, వారి అవసరాలను డిజిటల్ రూపంలో నమోదు చేయగలుగుతారు. సమస్యల పరిష్కార స్థితిని అధికారులకు వేగంగా తెలియజేసే వీలుంటుంది. ఇది వార్డు స్థాయి నుంచి వీధి స్థాయి వరకు పారదర్శకతను, ప్రజాపాలనపై నమ్మకాన్ని పెంచేలా పనిచేస్తుంది. ఇటువంటి డిజిటల్ ప్రమాణాలు మహిళల సాధికారతకూ దోహదపడతాయి. ఈ సందర్భంగా మంత్రి గారు, ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా మహిళా ఆకాశం యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చాం. సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల భాగస్వామ్యంతో రాష్ట్రంలోని గ్రామాల నుంచి పట్టణాల వరకు ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవల డెలివరీకి ఇది మద్దతుగా నిలుస్తోంది, అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం స్వర్ణ ఆంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తున్న స్మార్ట్ పాలనకు ప్రతీకగా నిలుస్తోంది. ప్రజల జీవితాల్లో సాంకేతికత ఆధారిత మార్పులు తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. ప్రతి సేవా వ్యవస్థలో సమర్థత, పారదర్శకత, మరియు వేగం అనే మూల్యాలను ఆవిష్కరించేందుకు, ఇలాంటి డిజిటల్ సాధనాల వినియోగం అనివార్యమని మంత్రి గారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, టీఎంసీ లక్ష్మీనారాయణ, మెప్మా అధికారులు, పట్టణ అధ్యక్షులు చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబ్లేష్, బిజెపి మహిళా నాయకురాలు కంచం లీలావతి, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సాయిబాబా భక్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఆలయ ట్రస్ట్ చైర్మన్ రజిత రెడ్డి.




కూడేరు, జూలై 11 (అనంత ప్రభ)

కూడేరు కేంద్రంలోని శ్రీ శిరిడి సాయిబాబా ఆలయం నందు 10-7-2025 తేదీన గురు పౌర్ణమి పురస్కరించుకొని గత రెండు రోజులుగా భక్తిశ్రద్ధలతో శ్రీ శిరిడి సాయిబాబా గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న భక్తాదులకు మండల ప్రజలకు ఆలయ చైర్మన్ రజిత రెడ్డి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా రజిత రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ రెండు రోజులు పాటు గురు పౌర్ణమి గురు పౌర్ణమి సుదూర ప్రాంతాల నుండి చుట్టుపక్కన గ్రామాల నుండి వేలాది సంఖ్యలో పాల్గొని శ్రీ సద్గురు శ్రీ సాయినాథ కృపకు పాత్రులైన భక్తులందరికీ ఎల్లవేళలా ఆయురారోగ్యాలు, పాడి పంటలు మరియు సుఖ సంతోషాలతో ఉండేలా శ్రీ శిరిడి సాయిబాబా ఆశీస్సులు అందరి పైన ఉండేలా చల్లగా చూడాలని మరి వచ్చే ఏడాది గురు పౌర్ణమి వరకు భక్తులందరినీ చల్లగా కాపాడాలని ఆలయ ట్రస్ట్ చైర్మన్ రజిత రెడ్డి శ్రీ శిరిడి సాయిబాబా మొక్కుకున్నారు. అదేవిధంగా షిరిడి సాయిబాబా కృపకుపాత్రులై సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఈ గురు పౌర్ణమి వేడుకకు శ్రీ షిరిడి సాయిబాబా దర్శన నిమిత్తం బాబా సన్నిధికి విచ్చేసిన భక్తులందరికీ అలాగే బాబా సేవా కార్యక్రమాలలో పాల్గొన్న (ఎస్ ఆర్ డి విన్స్ విద్యార్థి, విద్యార్థినిలకు) భక్తులకు సహాయ సహకారాలు అందజేసిన అందరికీ పేరుపేరునా ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆది గురువు అయిన శ్రీశ్రీ సద్గురు శ్రీ శిరిడి సాయిబాబా కు సేవ చేసే భాగ్యం కలిగించినందుకు, మరి దేవునికి సాధ్యం కానీ కొన్ని మంచి పనులను భక్తి మార్గం ద్వారా ఆమె ను సంకల్పించడం, చిన్న వయసులోనే భక్తిశ్రద్ధలతో తన మనసును దేవుని వైపు మళ్ళించడం, నిస్వార్థ సేవలతో భక్తులకు సేవలను అందించడం, తనదైన శైలిలో భక్తులందరికి ఆధ్యాత్మిక జ్ఞానాన్ని బోధించి ఆత్మ పరమాత్మకు అతి దగ్గరగా ఉంటూ భక్తులందరినీ భక్తి మార్గం వైపు నడుపుతున్నటువంటి ఆలయ ట్రస్ట్ చైర్మన్ రజిత రెడ్డిని భక్తులు ప్రశంసిస్తూ... ఆమె నిరంతరం శ్రీ షిరిడి సాయిబాబాకు చేస్తున్నటువంటి సేవలను కొనియాడారు. ఈ గురు పౌర్ణమి వేడుకకు బాబా సన్నిధికి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్న సమాచారం మేరకు గురు పౌర్ణమి వేడుకను సమర్థవంతంగా నిర్వహించిన ఆలయ ట్రస్ట్ చైర్మన్ రజిత రెడ్డిని, భారతి రెడ్డిని భక్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున నాయుడు, పరమేష్ రెడ్డి, చాకలి సంగప్ప, ఈశ్వరమ్మ, మంగలి ప్రసాద్, లలితమ్మ పూజారి లక్ష్మన్న స్వామి తదితరులు ఆమెను సన్మానించారు.

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టో వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్ల 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ..పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యురిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com